# నేడు తేలనున్న ఫలితం



ఎల్లారెడ్డి నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కోసం కామారెడ్డిలో ఏర్పాటు చేసిన కేంద్రం

- 20 రౌండ్లలో ఎల్లారెడ్డి సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు
- మధ్యాహ్నం రెండు గంటల అనంతరం తుది ఫలితం

ఎల్లారెడ్డి, డిసెంబర్ 2: ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం ఎన్నికల ఫలితం ఆది వారం తేలనున్నది. ఓట్ల లెక్కింపు కోసం కామారెడ్డిలోని ఎఫ్‌సీఐ గోదాముల వద్ద ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. కామారెడ్డి జిల్లాలోని మూడు అసెంబ్లీ స్థానాలకు సంబంధించిన ఈవీఎంలను అక్కడే భద్రపరిచారు. ఎన్నికల లెక్కింపు కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేశారు. ఆదివారం ఉదయం 8 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం అవుతుందని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ తెలిపారు. ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మొత్తం 270 పోలింగ్ కేంద్రాలు ఉండ డంతో 20 రౌండ్లలో లెక్కింపు ప్రక్రియ ఉంటుందని ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఒక్కో రౌండుకు 14 టేబుళ్లను ఏర్పాటు చేశారు. మొదట ఒకటి నుంచి 14వ పోలింగ్ కేంద్రం వరకు ఓట్ల లెక్కింపు ఉంటుంది. ఇలా మొత్తం 20 రౌండ్లుగా లెక్కింపు ఉంటుందని అధికారులు తెలిపారు. ఎల్లారెడ్డి నియో జకవర్గంలో ముందుగా గాంధారి మండలంలో పోలైన ఓట్లను లెక్కిస్తారు. అనంతరం వరుసగా సదాశివనగర్, రామారెడ్డి, తాడ్వాయి, రాజంపేట, లింగంపేట, నాగిరెడ్డిపేట మండలాల ఓట్ల లెక్కింపు ఉంటుంది. చివరగా ఎల్లారెడ్డి మండలంలోని పోలింగ్ కేంద్రాల ఓట్లను లెక్కిస్తారు. ముందుగా ఉదయం 8 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను లెక్కిస్తారు. ఇది కనీసం గంటకు పైగా సమయం తీసుకుంటుంది. 9 గంటల అనంతరం మొదటి రౌండ్ ఓట్ల లెక్కింపు ప్రారంభం అవుతుంది. ప్రతి రౌండ్‌కూ కనీసం 20 నిమిషాలు సమయం పడుతుంది, దీంతో 20 రౌండ్ల ప్రక్రియ పూర్తి కావడానికి ఐదు నుంచి ఆరు గంటల సమయం పడుతుంది. ఎల్లారెడ్డి ఫలితం అధికారికంగా మధ్యాహ్నం రెండు గంటలకు ప్రకటించే అవకాశం ఉన్నదని అధికారులు తెలిపారు.

**కీలకం కానున్న మహిళల ఓట్లు..**

ఎల్లారెడ్డి, డిసెంబర్ 2: ఎల్లారెడ్డి నియోజకవర్గంలో మహిళా ఓటర్లే అధికంగా ఉన్నారు. ఓటు హక్కును కూడా పురుషుల కంటే వారే ఎక్కువగా వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో 1,14,181 మంది మహిళా ఓటర్లు ఉండగా.. వారిలో 96,202 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలో పురుష ఓటర్లు మొత్తం 1,06,350 మంది ఉండగా.. వారిలో 87,212 మంది మాత్రమే ఓటు వేశారు. పురుషుల కంటే 8,990 మంది మహిళలు ఎక్కువగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అంటే ఎమ్మెల్యేను ఎన్నుకోవడంలో మహిళల ఓట్లు కీలకం కానున్నాయి.

## పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవాలి



అంగన్‌వాడీ కేంద్రంలో ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ఏర్గట్ల, డిసెంబర్ 2: పిల్లల ఆరోగ్యంపై తల్లిదండ్రులు జాగ్ర త్తలు తీసుకోవాలని మెడికల్ ఆఫీసర్ కె.రాజ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యం లో శనివారం ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికా హారాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పిల్లల ఆరోగ్యంపై జాగ్రత్తలు తీసుకోవా లన్నారు. గర్భిణులు, బాలింతలు అంగ న్‌వాడీ కేంద్రాల్లో అందుతున్న గుడ్లు, పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచిం చారు. అనంతరం వైద్య సిబ్బంది విలేజ్ న్యూట్రిషన్ డే నిర్వహించారు. కార్యక్ర మాల్లో వైద్యుడు మారుతీ గౌడ్, హెల్త్ అసిస్టెంట్ పండరి, ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు

### ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు



వివరాలను వెల్లడిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

సదాశివనగర్, డిసెంబర్ 2: కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్ అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు(కౌంటింగ్) కేంద్రాల వద్ద ఎస్పీ సింధూ శర్మ ఆదేశాల మేరకు భారీ బందో బస్తు ఏర్పాటు చేసినట్లు ఎల్లారెడ్డి డీఎస్పీ శ్రీనివాసులు తెలిపారు. శని వారం ఆయన మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపు కోసం ఎల్లారెడ్డి సబ్ డివిజన్ పరిధిలోని ఎల్లారెడ్డి, సదాశివ నగర్ సర్కిళ్ల సీఐలు, ఎల్లారెడ్డి, గాంధారి, సదాశివనగర్, తాడ్వాయి, లింగంపేట, నాగిరెడ్డిపేట పోలీస్ స్టేషన్ ఎస్సైలు, పోలీస్ సిబ్బంది బందో బస్తు విధులు నిర్వహిస్తున్నారని తెలి పారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఎలాంటి అల్లరు, అవాంఛ నీయ ఘటనలు జరుగకుండా పోలీసు నిఘా ఏర్పాటు చేశామన్నారు. ప్రతి ఒక్కరి కదలికలను సీసీ కెమెరాల ద్వారా గుర్తిస్తామని తెలిపారు. కౌంటింగ్ కోసం వచ్చే వారు జిల్లా అధికారులు జారీ చేసిన పాసులను తప్పకుండా వెంట తీసుకు రావాలని సూచించారు. పాసులు లేని వారికి లోనికి అనుమతి అండదని తెలిపారు. గెలిచిన అభ్యర్థి ఎల్లారెడ్డి నియోజక వర్గంలో ర్యాలీ నిర్వ హించే సమయంలో ఎల్లారెడ్డి, నాగిరెడ్డిపేట ఎస్సైలు తమ సిబ్బందితో బందోబస్తు నిర్వహిస్తారన్నారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# ఆరుతడి పంటలే మేలు

- వరి సాగులో తగ్గుతున్న దిగుబడి, పెరుగుతున్న పెట్టుబడి భారం
- మితిమీరిన రసాయనాల వాడకంతో ఆహారం, నీరు, భూమి కాలుష్యం
- ఆరుతడి పంటల్లో తక్కువ పెట్టుబడితో అధిక లాభాలంటున్న వ్యవసాయ నిపుణులు



ఆరుతడి పంటలతో అధిక లాభాలు..

ఇందల్వాయి, డిసెంబర్ 2 : మూడు సీజన్ల నుంచి వరి రైతులు వరుసగా నష్టాల పాలవుతున్నారు. ఏటా దిగుబడి తగ్గుతుం డడంతోపాటు పెట్టుబడులు తడిసి మోపె డవుతున్నాయని అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. సాగులో సాంకేతికత లేక పోవడం, సాగుపై రైతుల్లో అవగాహన లోపం, చీడపీడల ఉధృతి దిగుబడి తగ్గడా నికి ప్రధాన కారణాలుగా వ్యవసాయ అధి కారులు విశ్లేషిస్తున్నారు. నాణ్యమైన దొడ్డు రకం వరి వంగడాల సాగుతో ఎకరాకు గరి ష్టంగా 32 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. కానీ గత యాసంగి పంట నుంచి వరుసగా మూడు సీజన్లలో గరిష్టంగా 28, కని ష్టంగా 22 క్వింటాళ్ల దిగుబడి మాత్రమే వచ్చిందని రైతులు పేర్కొంటున్నారు. ఆరుతడి పంటలే మేలని, రైతులు ఆ దిశగా దృష్టి సారించాలని వ్యవసాయాధికారులు, శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు.

**తగ్గిన దిగుబడి..**

వరి పంటను కొంతకాలంగా మెడ విరుపు, మొగి పురుగు వంటి చీడపీడలు ఆశించడంతో దిగుబడి తగ్గిపోయింది. గత సీజన్‌లో వర్షాలతో పంట దెబ్బతిని కర్షకులు కష్టాల పాల య్యారు. ప్రస్తుత సీజన్‌లో సైతం దిగుబడులు తగ్గాయని రైతులు పేర్కొంటున్నారు. ఎకరాకు వరి పండించడానికి రైతు లకు రూ. 30 వేల పైనే పెట్టుబడి అవుతుంది. దీనికి రైతు శ్రమ అదనం. ఎకరానికి సగటున 28 క్వింటాళ్ల దిగుబడి వచ్చినా పెట్టుబడులు పోగా రైతుకు మిగిలేది సుమారు రూ.18 వేలు మాత్రమే.

ఆరుతడి పంటల వలన ఖర్చు తగ్గడంతోపాటు ఆదాయం కూడా రెండింతలు పెరిగే అవకాశమున్నదని అధికారులు, శాస్త్రవేతలు సూచిస్తున్నారు. వరి ఎకరాకు అయ్యే నీటిని రెండు నుంచి మూడెకరాల ఆరుతడి పంటల సాగుకు విని యోగించవచ్చని పేర్కొంటున్నారు. చలికాలంలో ఆరుతడి పంటల సాగు రైతులకు ఎంతో శ్రేయస్కరంగా ఉంటుందని తెలుపుతున్నారు. ఆరుతడి పంటలైన మినుములు, పెసర్లు, వేరుశనగ, కందులు, ఆముదం తదితర పంటలకు తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడి వస్తుందని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. ఆరుతడి పంటల ద్వారా చీడపీడల సమ స్యలు ఉండవని, తక్కువ కాలంలో పంటలు చేతికి వస్తా యని తెలిపారు.

**పంట మార్పిడి చేపట్టాలి..**

పంట మార్పిడి ద్వారానే అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ శాస్త్రవేత్తల అభిప్రాయం. ప్రతిసారి వరి పంటను సాగుచేయడం ద్వారా అధికంగా నీటి వినియోగంతోపాటు రసాయనిక ఎరువులు విరివిగా వాడడంతో భూమిపై దుష్ప్ర చారం చూపిస్తుందని పేర్కొంటున్నారు. వాస్తవానికి సేంద్రియ ఎరువులు, రసాయనిక ఎరువులు సమపాళ్లలో వాడితే పెద్దగా ఇబ్బంది ఉండదని చెబుతున్నారు.

**పంట దిగుబడి తగ్గడానికి గల కారణాలు:-**

- పంట మార్పిడి చేయకపోవడం
- భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువులు వాడకపోవడం
- పచ్చిరొట్ట సాగు చేయకపోవడం, చిరుపొట్ట దశలో పొటాష్ ఎరువు వాడకపోవడం
- మోతాదుకు మించి క్రిమిసంహారక మందులు వాడడం, పంట కాల పరిమితికి ముందే కోతలు కోయడం

**ప్రత్యామ్నాయాలు ఆలోచించాలి..**

ఏండ్ల తరబడి పంట మార్పిడి చేయకపోవడంతో భూములు నిస్సారంగా మారి దిగుబడులు గణనీయంగా తగ్గుతున్నాయి. రైతులు ఇకనైనా వరి సాగుకు ప్రత్యామ్నా యంగా ఆరుతడి పంటల సాగుపై దృష్టిసారించాలి. దీంతో భూసారం పెరిగి దిగుబడులు పెరగడమే కాకుండా నీరు, రసాయనిక ఎరువుల వినియోగం తగ్గుతుంది.

– ప్రవీణ్, ఇందల్వాయి ఇంచార్జి ఏవో

## ఓపెన్‌లో ప్రవేశాలకు గడువు పొడిగింపు

పెద్ద కొడప్‌గల్, డిసెంబర్ 2: ఓపెన్ పది, ఇంటర్‌లో ప్రవేశాలకు ఈనెల 11వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు పెద్ద కొడప్‌గల్ ఓపెన్ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ కిషన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నవంబర్ 30వ తేదీ వరకే అవకాశం ఉన్నప్పటికీ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో గడువు తేదీని పొడిగించినట్లు పేర్కొన్నారు. అప రాధ రుసుముతో 11వ తేదీలోపు ప్రవేశాల కోసం దరఖాస్తు చేసుకోవా లని తెలిపారు. మరిన్ని వివరాలకు 9866343898 నంబర్‌లో సంప్ర దించాలని సూచించారు.

## కిడ్నీ బాధితురాలికి ఆర్థిక సాయం

శక్కర్‌నగర్, నవంబర్ 2: బోధన్ పట్టణంలోని రెంజల్ బేస్‌కు చెందిన ఓ తొమ్మిదేండ్ల బాలిక కిడ్నీలు పాడవడంతో డయాలసిస్ కొనసాగు తోంది. ఆ బాలికకు బోధన్‌కు చెందిన ఖిద్మతే ఖల్క్ అనే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు రూ.5వేల ఆర్థిక సాయం అందజేశారు. రాబోయే రోజుల్లో కూడా సదరు బాలికకు వైద్యానికి తమవంతు సహకారం అందజేస్తా మని ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు. రెండేండ్లుగా తమ స్వచ్ఛంద సంస్థ ద్వారా మౌలానా ఇలియాజ్ ఖాస్మీ ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద సేవలు అందిస్తున్నామని వారు వెల్లడించారు. ముఖ్యంగా నిరుపేదల వైద్యానికి తమ సంస్థ ద్వారా సాయం అందిస్తున్నామని వారు పేర్కొ న్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు అర్షద్, తమీమ్ పాల్గొన్నారు.

## 'ఇరిగేషన్ స్థలాన్ని ఆక్రమిస్తే చర్యలు తప్పవు'

నవీపేట, డిసెంబర్ 2: మండల కేంద్రంలోని నిజాంసాగర్ డి 50 ప్రధాన కాల్వ ఇరిగేషన్ స్థలాన్ని కబ్జా చేస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఈ శ్రీధర్ శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. మండల కేంద్రంలోని బాసర రోడ్డు టర్నింగ్ వద్ద ఇరిగేషన్ కాల్వ స్థలాన్ని కొంత మంది వ్యక్తులు ఆక్రమిస్తున్నట్లు తమకు ఫిర్యాదు అందిందని పేర్కొన్నారు. తాము ఎన్నికల విధుల్లో ఉన్నందున ఈ స్థలాన్ని పరిశీలించలేక పోయామని, మరో రెండు రోజుల్లో స్థలాన్ని పరిశీలించి కబ్జాదారులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.